జగిత్యాల: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, తదితరులు

జగిత్యాల: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

మెట్‌పల్లి రూరల్: ఆత్మనగర్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు

గాంధీజీకి ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

జగిత్యాల/టౌన్/రూరల్/ కలెక్టరేట్/ కోరుట్ల/ఇబ్రహీంపట్నం/ మెట్‌పల్లి రూరల్/ మారుతీనగర్/ సారంగాపూర్/మల్లాపూర్/వెల్గటూర్/ మేడిపల్లి/మల్యాల/పెగడపల్లి/కోరుట్ల రూరల్/కథలాపూర్/కొడిమ్యాల, అక్టోబర్ 2: జిల్లా వ్యాప్తంగా బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహం, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జగిత్యాలలోని గాంధీనగర్, మంచి నీళ్ల బావి, పురాణిపేటలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు బాలే లత-శంకర్, నక్క జీవన్, మేక పద్మావతి-పవన్, శివ కేసరి బాబు, జయశ్రీ, కూసరి అనిల్, కప్పల శ్రీకాంత్, కూతురు రాజేశ్, బొడ్ల జగదీశ్, కొలగాని ప్రేమలత-సత్యం, ఆరుముళ్ల నర్సమ్మ-పవన్, కో ఆప్షన్ సభ్యులు హసీబొద్దీన్, శ్రీనివాస్, వైశ్య సంఘం అధ్యక్షుడు పూటురి నవీన్, తదితరులు పాల్గొన్నారు. సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గాంధీ చిత్రపటానికి కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు సాయిబాబా, రాజ్ కుమార్, డీఆర్డీవో, డీపీవో రఘువరన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎస్పీ అశోక్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీలు రవీంద్రకుమార్, రంగారెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్, ఆర్ఐ రామకృష్ణ, వేణు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో పట్టణంలోని మంచినీళ్ల బావి వద్ద మహాత్మాగాంధీ, సీనియర్ సిటీజన్స్ కార్యాలయంలో లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, జిల్లా సభ్యులు గౌరిశెట్టి విశ్వనాథం, పీసీ హన్మంత్‌రెడ్డి, వెల్ముల ప్రకాశ్‌రావు, డాక్టర్ రాజగోపాల్‌చారి, గంగారాం, సంగని చంద్రశేఖర్, రాగిల్ల నారాయణ, గుగ్గిళ్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో గాంధీ చిత్రపటానికి శాస్త్రవేత్తలు శ్రీనివాస్, పద్మజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, కళాశాల ప్రొఫెసర్లు, స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లిలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో చేపట్టే ఉపాధిహామీ పనులపై చర్చించి ప్రణాళికలు రూపొందించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి, ప్రత్యేకాధికారి నరేశ్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగారాం, మాజీ ఎంపీటీసీ భూమారెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ ఉపాధ్యక్షుడు పవన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నం మండలంలో నిర్వహించిన వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోర్గం రాజు, నేమూరి సత్యనారాయణ, చిన్నారెడ్డి, పెంట లింబాద్రి, సోమ ప్రభాకర్, శ్రీకాంత్‌రెడ్డి, నోముల లక్ష్మారెడ్డి, దేవేందర్, వెంకట్, తుక్కారాం, దాసరి రాజన్న, జీవన్, నర్సయ్య పాల్గొన్నారు. మెట్‌పల్లి రూరల్ మండలం వేంపేట, జగ్గసాగర్, ఆత్మనగర్, బండలింగాపూర్, తదితర గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో గాంధీ చిత్రపటాలకు కార్యదర్శులు మెరుగు అశోక్‌గౌడ్, నారాయణ, ప్రశాంత్, నిజామొద్దీన్, శ్రీనివాస్, వెల్లుల్లలో ఎంపీవో మహేశ్వరిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎంపీపీలు కోల జమున-శ్రీనివాస్, మసర్తి రమేశ్, మాజీ జడ్పీటీసీ పాత పద్మ-రమేశ్, వైస్ ఎంపీపీలు సొల్లు సురేందర్, బల్మూరి లక్ష్మణ్ రావు, ఎంపీడీవోలు సీహెచ్ గంగాధర్, లచ్చాలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్, వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం (బాలుర), మోడల్ స్కూల్, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు బొద్దినేని హరిచరణ్‌రావు, మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, మండల ప్రత్యేకాధికారి సురేందర్‌కుమార్, ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్ వసంత, ఎంపీవో నీరజ, సీనియర్ అసిస్టెంట్ తౌఖీర్ అహ్మద్, ఏపీవో నవీన్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, సింగిల్‌విండో మాజీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. మల్యాల మండలంలోని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఇట్యాల కిషన్, ఏవో కార్యక్రమంలో ఏవో రాజమణి, ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది, మాదాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కథలాపూర్ మండలంలో ఎంపీడీవో శంకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, కొడిమ్యాల మండలంలో తహసీల్దార్ రమేశ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో గాంధీ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెట్‌పల్లి ఖాదీలోని గాంధీ విగ్రహానికి లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, వాసవీ హైస్కూల్లోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యులు, మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి కమిషనర్ మోహన్, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మెట్‌పల్లి ఖాదీ మేనేజర్ గుర్రాల మాధవ్, న్యాయవాదులు మగ్గిడి వెంకటనర్సయ్య, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, మున్సిపల్, ఖాదీ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఖాదీ బోర్డు చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, లాల్ బహుదూర్ శాస్త్రి యువజన సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సారంగాపూర్: పెంబట్లలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, తదితరులు

కొడిమ్యాల: అప్పారావుపేటలో బతుకమ్మ అడుతున్న మహిళలు

ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

జగిత్యాల కలెక్టరేట్/ సారంగాపూర్/ పెగడపల్లి/కొడిమ్యాల/ ధర్మపురి, అక్టోబర్ 2: జిల్లా ప్రజలు బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు, యువతులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చారు. సాయంత్రం గ్రామ కూడళ్లలో బతుకమ్మలను పెట్టి ఆడిపాడారు. అనంతరం సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. కాగా, ధర్మపురి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

ధర్మపురి: పట్టణంలో బతుకమ్మ అడుతున్న మహిళలు

ధర్మపురి: బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

– కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మారుతీనగర్, అక్టోబర్ 2: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఆయన పర్యటించారు. జాతీయ రహదారి పక్కనున్న దుకాణాదారులతో పాటు రోడ్డుపై వెళ్లే వారిని ఆప్యాయంగా పలుకరించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని చెప్పారు.

ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు

రాజకీయ స్వలాభం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలో ఆయన పర్యటించారు. ఈ క్రమంలో ఖాదీ ఆవరణలో బీజేపీ పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్, కోరుట్ల నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, పాంపట్టి అనిల్‌తో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యేను కలిసి పాత బస్టాండ్‌లోని వేసిన బస్‌షెల్టర్లను తొలగింపజేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని, మున్సిపల్‌లో తీర్మానం చేసిన విధంగానే బస్‌షెల్టర్ల నిర్మాణాలు చేపట్టేలా కృషి చేయాలని కోరారు. ప్రజాభిప్రాయం మేరకే పట్టణంలో బస్ షెల్టర్ల నిర్మాణం అందరి సహకారంతో చేపడుతామని చెప్పారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులున్నారు.

కృష్ణంరాజు కుటుంబసభ్యులకు ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

ఎల్వోసీ అందజేత

మెట్‌పల్లి పట్టణానికి చెందిన బీ కృష్ణంరాజు అనారోగ్యంతో బాధపడుతుండగా, చికిత్స కోసం రూ. 2 లక్షల ఎల్వోసీ మంజూరైంది. మెట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో కృష్ణంరాజు కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఎల్వోసీ అందజేశారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కిశోర్, పురుషోత్తం తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

ONE SITTING FOR DISCONTINUED STUDENTS
Direct 10th, Inter:- MPC/M.BIPC/ BIPC/ MEC /CEC/ HEC Degree:- BA/BCOM/ BSC / BBA/ BBM/ BCA /B.ED /B.Tech. PG:- M.A / M.COM/ MSC/ MBA / MCA & M.Tech All the courses are recognized under all private & Govt Universities.
Contact No: 9490577501

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మారుతీనగర్, అక్టోబర్ 2: అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పట్టణంలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 2: కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 4న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మున్నూరుకాపు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. వెల్లుల్ల శివారులోని విధిత్‌రెడ్డి గార్డెన్స్‌లో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. మున్నూరుకాపు సంఘం పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ కలలను సాకారం చేయాలి

జగిత్యాల, అక్టోబర్ 2: అందరూ సమష్టిగా ఉండి మహాత్మా గాంధీ కలలను సాకారం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని సావిత్రీబాయి పూలే పార్కులో మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ వొద్ది శ్రీలత-రామ్మోహన్ రావు, కౌన్సిలర్ అనిల్, నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 2: వెల్లుల్ల గ్రామంలో 'ప్రయోగిల్లు' స్థాపించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం 2కే రన్ నిర్వహించారు. కాగా, ఇటీవల నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో విజేతలకు ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి విగ్రహావిష్కరణ స్థల పరిశీలన

కోరుట్ల, అక్టోబర్ 2: పట్టణంలోని పీవీ నరసింహరావు వైద్య కళాశాల సమీపంలో నిర్మిస్తున్న మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించారు. ఈనెల 4న మాజీ మంత్రి విగ్రహావిష్కరణకు పలువురు రాష్ట్ర మంత్రులు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుతో చర్చించారు. ఇక్కడ మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరావు, సీఐ సురేశ్‌బాబు, నాయకులు కృష్ణారావు, ప్రభాకర్, తదితరులున్నారు.

నేటి నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 2: జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లె శివారులో నవదుర్గా, ధరూర్ క్యాంపు రామాలయం ఆవరణలో సువర్ణదుర్గా, అష్టలక్ష్మీ ఆలయ ఆవరణలో కనకదుర్గా, రైతుబజార్ సమీపంలో జయదుర్గా, బీట్‌బజార్‌లోని వంజరి సంఘంలో శ్రీనవదుర్గా సేవా సమితుల ఆధ్వర్యంలో గురువారం నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

వయోవృద్ధుల దినోత్సవం

కోరుట్ల, అక్టోబర్ 2: పట్టణంలోని సీ ప్రభాకర్ భవనం ఆవరణలో వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. వృద్ధులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పలువురు విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, అక్టోబర్ 2: కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ తైక్వాండో టోర్నమెంట్‌లో కోరుట్ల, మెట్‌పల్లికి చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ విద్యార్థులు 15 మంది ప్రతిభ చూపి పతకాలు సాధించినట్లు క్లబ్ వ్యవస్థాపకుడు, తైక్వాండో నేషనల్ కోచ్ నావనంది రమేశ్ బుధవారం తెలిపారు. విద్యార్థులను పలువురు క్రీడాకారులు అభినందించారు.

గుండెపోటుతో బీజేపీ జిల్లా కార్యదర్శి మృతి

కోరుట్ల, అక్టోబర్ 2: పట్టణానికి చెందిన బీజేపీ జిల్లా కార్యదర్శి పీసరి నర్సయ్య (51) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. నర్సయ్య మృతదేహాన్ని బీజేపీ నాయకులు సందర్శించి, నివాళులర్పించారు.

ఫోటో సంఖ్యః83కేటీఎల్02ఏః-రాజారాం తండాలో కొత్త రేషన్ దుకాణం నుంచి సరుకులు తీసుకెళ్లున్న ప్రజలు

రాజారాం తండాలో రేషన్ దుకాణం ప్రారంభం

కథలాపూర్, అక్టోబర్ 2: రాజారాం తండాలో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని బుధవారం ప్రారంభించారు. రేషన్ దుకాణం ఏర్పాటు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మపురిలో న్యాయమూర్తి పూజలు

ధర్మపురి, అక్టోబర్ 2: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో బుధవారం నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న జడ్జికి దేవస్థానం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో జడ్జికి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందజేసి సన్మానించారు. ఇక్కడ దేవస్థానం సిబ్బంది, తదితరులున్నారు.

కరెంట్ లేక బతుకమ్మ ఆడని మహిళలు

కొడిమ్యాల, అక్టోబర్ 2: మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో బుధవారం సాయంత్రం 6 గంటలకు బతుకమ్మ ఆడడానికి మహిళలు, యువతులు సిద్ధమయ్యారు. కాగా, తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో విసుగు చెందిన మహిళలు సమీపంలోని బతుకమ్మ తెప్పలో నిమజ్జనం చేశారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ రఘునాథ్‌ను వివరణ కోరగా సబ్ స్టేషన్‌లో ఇన్సులేటర్ పగిలి పోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు తెలిపారు. వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు.

సొంత ఖర్చులతో ట్రాక్టర్‌కు మరమ్మతులు

కొడిమ్యాల, అక్టోబర్ 2: తుర్కాశీనగర్‌లో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెడిపోవడంతో పక్కన పెట్టారు. గ్రామ ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ సొంత ఖర్చులతో రిపేర్ చేయించారు. బుధవారం ట్రాక్టర్‌లో చెత్తను తరలించారు.

జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 3: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈనెల 31వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు చేపట్టవద్దని, ఇందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

కుట్టుమిషన్ అందజేత

గొల్లపెల్లి, అక్టోబర్ 2: మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో మారుపాక అఖిల అనే పేద మహిళకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ సజ్జనపు శ్రీనివాస్ సహకారంతో బుధవారం కుట్టు మిషన్ అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరహరి, కోశాధికారి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

ధర్మపురి, అక్టోబర్ 2: ధర్మపురిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు వాహనాలకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ మహేందర్ తెలిపారు. ఆసక్తి గల వారు హాజరు కావాలని కోరారు.

కవి శ్రీనివాస్‌కు సత్కారం

జగిత్యాల, అక్టోబర్ 2: జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత గుండి శ్రీనివాస్‌కు ఉస్మానియా యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. గుండి శ్రీనివాస్‌ను ఐజేయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు టీవీ సూర్యం, కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత రాజు శాలువాతో సత్కరించారు.

పారిశుధ్య కార్మికులకు..

కోరుట్ల, అక్టోబర్ 2: పట్టణంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన పారిశుధ్య కార్మికులను బుధవారం మున్సిపల్ అధికారులు శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇక్కడ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శివకుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, తదితరులున్నారు.

వాల్మీకి ఆవాసానికి విరాళం

జగిత్యాల, అక్టోబర్ 2: జిల్లా కేంద్రంలో వాల్మీకి ఆవాసం-సేవా భారతి భవన నిర్మాణం కోసం గొల్లపెల్లి రాజాగౌడ్ -సుశీల ట్రస్ట్ ద్వారా గొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, గొల్లపెల్లి శ్రీధర్ గౌడ్ బుధవారం రూ. లక్ష విరాళం అందజేశారు. ఇక్కడ వాల్మీకీ ఆవాసం-సేవా భారతి ట్రస్టు సభ్యులు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల రూరల్, అక్టోబర్ 2: హస్నాబాద్‌లో శ్రీనవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో హస్నాబాద్ యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్య పరీక్షలు

జగిత్యాల రూరల్/టౌన్, అక్టోబర్ 2: పట్టణంలోని గాయత్రి విశ్వకర్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అలాగే, వృద్ధులకు నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. ఐఎంఏ జగిత్యాల అధ్యక్షుడు డాక్టర్ గూడూరి హేమంత్, నాయకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ కోటగిరి సుధీర్‌కుమార్, టీవీ సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో గ్రామసభలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 2: కల్లెడ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, తదితర అంశాలపై గ్రామసభలో చర్చించారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటున్న రెండు కుటుంబాలను గుర్తించి సన్మానించారు.

కథలాపూర్/సారంగాపూర్/మేడిపల్లి/పెగడపల్లి/కొడిమ్యాల, అక్టోబర్ 2: సారంగాపూర్, బీర్‌పూర్, కథలాపూర్, పెగడపల్లి, కొడిమ్యాల మండలాల్లోని పలు గ్రామాల్ల